1. వాయు కాలుష్యం నేపథ్యంలో, భారత దేశంలోని నగరాలను 2022 కు గాను అవరోహణ క్రమంలో పెట్టండి :
A. భివాడి
B. కొత్త ఢిల్లీ
C. దర్భంగా
D. ఘజియాబాద్
సరైన క్రమము ఎంచుకోండి :
(1) భివాడి – దర్భంగా – కొత్త ఢిల్లీ – ఘజియాబాద్
(2) ఘజియాబాద్ – దర్భంగా – కొత్త ఢిల్లీ – భివాడి
(3) దర్భంగా – ఘజియాబాద్ – భివాడి – కొత్త ఢిల్లీ
(4) కొత్త ఢిల్లీ – భివాడి – దర్భంగా – ఘజియాబాద్

2. కింది వానిలో ఏది భౌగోళిక ప్రమాదం **కాదు** ?
(1) అగ్నిపర్వత విస్ఫోటం
(2) గని అగ్ని
(3) ఉష్ణమండల చక్రవాతం
(4) సునామి

3. కింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. జాతీయ విపత్తు యాజమాన్య చట్టం 2005 లో చేయబడింది.
B. జాతీయ విపత్తు యాజమాన్య అధికార సంస్థ (NDMA) ఛైర్మెన్‌గా ప్రధాన మంత్రి ఉంటారు.
C. రాష్ట్ర విపత్తు యాజమాన్య అధికార సంస్థ (SDMA) ఛైర్మెన్‌గా ముఖ్య మంత్రి ఉంటారు.
పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?
(1) A, B మరియు C
(2) A మాత్రమే
(3) B మాత్రమే
(4) A మరియు B మాత్రమే

4. 2005 సం. లో ఈ కింది మూడు ముఖ్యమైన ప్రపంచ సంఘటనలు జరిగాయి :
A. వాతావరణ మార్పు పై పారిస్ ఒప్పందం, పారిస్
B. అభివృద్ధి పెట్టుబడి పై మూడవ అంతర్జాతీయ సమావేశం, అడిస్ అబాబా
C. సుస్థిర అభివృద్ధి చర్చనీయాంశ పట్టికపై అంగీకారం, న్యూయార్క్
జరిగిన సమయాన్ని బట్టి సరైన క్రమాన్ని ఎంచుకోండి :
(1) C, A, B
(2) A, B, C
(3) B, A, C
(4) B, C, A

5. కింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రత 2011 – 2020 దశాబ్దంలో 1850 – 1900 కంటే 1·09°C (0·95°C – 1·20°C) ఎక్కువగా వుంది.
B. ప్రపంచ ఉష్ణోగ్రత పెరుగుదల మహాసముద్రాల పై 0·88°C [0·68°C – 1·01°C] కంటే భూభాగం 1·59°C [1·34°C – 1·83°C] పై ఎక్కువగా ఉంది.
పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?
(1) A మరియు B రెండూ కావు
(2) A మాత్రమే
(3) B మాత్రమే
(4) A మరియు B రెండూ

6. కింది సంఘటనలను వాటి కాలక్రమం అనుసారం–ముందు జరిగిన వాటి నుండి తాజాగా జరిగిన వాటి వరకు – ఏర్పరచండి :
A. రియో పృథ్వీ శిఖర సదస్సు
B. సెండాయ్ ఫ్రేమ్‌వర్క్ క్రియ
C. హైయోగో ఫ్రేమ్‌వర్క్ క్రియ
D. యోకోహామ వ్యూహం
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
(1) A, D, C, B
(2) A, B, C, D
(3) B, C, D, A
(4) C, D, A, B

7. కింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. భుజ్, గుజరాత్‌లో ప్రాణాంతక భూకంపం సంభవించింది.
B. 20,000 వేలకు పైగా ప్రజలు ఈ భూకంపంలో ప్రాణాలు కోల్పోయారు.
C. ఈ భూకంపం 2001 సం. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సంభవించింది.
D. భూకంపంలో ప్రాణాలు కోల్పోయిన వారికై భుజ్‌లో ఏర్పాటు చేసిన 'స్మృతి వన్ జ్ఞాపచిహ్నాన్ని' ప్రధాన మంత్రి ఆగష్టు 2022 న ప్రారంభించారు.
పై ప్రకటనలు ఏవి సరైనవి ?
(1) A, B మరియు D మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) B మరియు D మాత్రమే

8. ప్రపంచ భూతాపం పెరుగుదల నేపథ్యంలో ఈ కింది వాటిని జత చేయండి :

| ప్రభావం | | దేశం / ప్రాంతం |
|---|---|---|
| A. అడవులు తగల బడడం | I. | అంటార్కిటికా |
| B. మిడతల దండు | II. | ఆర్కిటిక్ |
| C. వడగాడ్పు | III. | ఆఫ్రికా – మధ్య తూర్పు |
| D. శాశ్వత మంచు గడ్డ కరుగుదల | IV. | ఆస్ట్రేలియా – అమెరికా |

సరైన జవాబును ఎంచుకోండి :
(1) A-III; B-IV; C-II; D-I
(2) A-IV; B-III; C-I; D-II
(3) A-I; B-IV; C-III; D-II
(4) A-III; B-IV; C-I; D-II



merupulu.com

9. కింది వాటిని వాటిలో ఉపయోగించిన సంబంధిత సూక్ష్మ పదార్థంతో సరిపోల్చండి :

| | | | |
|---|---|---|---|
| A. | సన్‌స్క్రీన్ లోషన్ | I. | నానో సిల్వర్ |
| B. | టెక్స్‌టైల్స్ | II. | క్వాంటం డాట్స్ |
| C. | ఆప్టో ఎలక్ట్రానిక్స్ | III. | టైటానియం ఆక్సైడ్ |
| D. | హై-డెఫినెషన్ టెలివిజన్లు | IV. | జింక్ సెలీనైడ్ |
| | | V. | లిథియం ఆక్సైడ్ |

సరైన జవాబును ఎంచుకోండి :

(1) A-I; B-IV; C-III; D-II
(2) A-III; B-I; C-II; D-IV
(3) A-IV; B-II; C-III; D-V
(4) A-II; B-III; C-IV; D-V

10. కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. సేంద్రీయ (అకార్బన్) ఎరువులు, పురుగు మందులను, తగుమోతాదులో ఉపయోగించడం వలన పంట ఉత్పత్తి పెరుగుతుంది.
B. పురుగుల మందులు లక్ష్యంకాని జీవులకు విషపూరితము.
C. అధిక ఎరువుల రెసిడ్యూతో కూడిన నీరు సరస్సులకు చేరితే యుట్రోఫికేషన్‌కు దారి తీస్తుంది.
D. హానికర రసాయనాల బయోమ్యాగ్నిఫికేషన్ మానవ ఆరోగ్యానికి హానికలిగిస్తాయి.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D
(2) A, B మరియు C మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

11. కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. జీవులలో అంతర్గతంగా లయబద్ధంగా దాదాపు 24 గంటల వ్యవధిలో వచ్చే మార్పులను సర్కేడియన్ లయ అంటారు.
B. జీవ గడియారము సర్కేడియన్ లయను నియంత్రిస్తుంది.
C. మానవునిలో నిద్ర దశ, మేల్కొన్న దశ సర్కేడియన్ లయలో భాగంగా జరుగుతాయి.
D. మానవ హృదయ స్పందన సర్కేడియన్‌లను (రిథమ్) కు ఒక ఉదాహరణ.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు C మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) B, C మరియు D మాత్రమే

12. క్రింది వాటిని జతచేయండి :

| | | | |
|---|---|---|---|
| A. | మలేరియా | I. | ప్లాస్మోడియం |
| B. | ఎలిఫెంటియాసిస్ | II. | ఫైలేరియా |
| C. | టైఫాయిడ్ | III. | క్లాస్ట్రిడియం |
| D. | టెటానస్ | IV. | ఉఖరేరియా |
| | | V. | సాల్మోనెల్లా |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-I; B-IV; C-V; D-III
(2) A-I; B-II; C-III; D-V
(3) A-I; B-III; C-V; D-IV
(4) A-I; B-IV; C-III; D-II

13. క్రింది వాటిని జతచేయండి :

| | | | |
|---|---|---|---|
| A. | కాల్సిఫెరోల్ | I. | బెరిబెరి |
| B. | థయమైన్ | II. | రికెట్స్ |
| C. | సయనోకోబాలమీన్ | III. | స్కర్వీ |
| D. | ఆస్కార్బిక్ ఆమ్లము | IV. | పెరినీసియస్ రక్తహీనత |
| | | V. | గాయిటర్ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-V; B-III; C-I; D-IV
(2) A-II; B-I; C-IV; D-III
(3) A-II; B-IV; C-III; D-V
(4) A-IV; B-I; C-III; D-II

14. మానవునిలో మూత్రం ఏర్పడడానికి సంబంధించి కింది వాటిని క్రమానుగతిలో అమర్చండి :

A. కేంద్రీకృత మూత్రం ఏర్పడడం
B. గొట్టపు పునఃశోషణం
C. గ్లోమెరులర్ వడపోత
D. గొట్టపు స్రావం

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, D, B, C
(2) A, C, B, D
(3) C, B, D, A
(4) B, A, D, C

15. లోతు నుండి ఉపరితలం వరకు భూమి యొక్క భౌగోళిక కూర్పు క్రమం :

(1) ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్ → మాంటిల్ → క్రస్ట్
(2) క్రస్ట్ → మాంటిల్ → ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్
(3) మాంటిల్ → క్రస్ట్ → ఇన్నర్ కోర్ → ఔటర్ కోర్
(4) ఔటర్ కోర్ → ఇన్నర్ కోర్ → క్రస్ట్ → మాంటిల్



merupulu.com

**16.** కింది వాటిని పరిగణించండి :

A. గగన్‌యాన్ : సైన్సు టెక్నాలజి అభివృద్ధి కోసమై ఇస్రో ముగ్గురు 'గగన్ నాట్' లతో 2023 లో ఏడు రోజుల గగన యాత్రకు ప్రణాళిక చేస్తున్నది.

B. వ్యోమ్మిత్ర : 'గగన్ నాట్' లతో పాటు పంపబడే మానవ రూప రోబో పర్యావరణ సమాచారాన్ని నిర్వహిస్తుంది.

పై ఏవి సరైనది/వి ?

(1) A మరియు B లు రెండూ కావు

(2) A మాత్రమే

(3) B మాత్రమే

(4) A మరియు B లు రెండూ

**17.** కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. బి.ఓ.డి. (BOD) అనేది నీటిలోని సూక్ష్మ జీవులు వినియోగించే ఆక్సిజన్ మోతాదుకు సూచిక మరియు ఇది నీటి కాలుష్య స్థాయిని సూచిస్తుంది.

B. త్రాగు నీటిలో బి.ఓ.డి. (BOD) స్థాయి 1 – 2 పి.పి.యం. ల మధ్య ఉండవచ్చును.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B లు రెండూ కావు

(2) A మాత్రమే

(3) B మాత్రమే

(4) A మరియు B లు రెండూ

**18.** కింది స్టేట్‌మెంటులను పరిగణించండి :

A. అణు విద్యుత్ కేంద్రాలలో ఉష్ణమును ఉత్పత్తి చేసి టర్బైన్లను నడపడానికి అణు ఇంధనము వాడబడుతుంది.

B. భారత దేశంలో థోరియం అణు ఇంధనముగా వాడబడుతోంది.

పై ప్రకటనలు ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ కావు

(2) A మాత్రమే

(3) B మాత్రమే

(4) A మరియు B రెండూ

**19.** కింది వాటిని జతపరచండి :

| | నూతన సాంకేతిక వరవడి (అభివృద్ధి) | | ఉదాహరణ |
|---|---|---|---|
| A. | కృత్రిమ మేధ (AI) ఆధారిత మానవ రూపం | I. | వర్చువల్ రియాలిటీ |
| B. | నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ | II. | డ్రోన్ |
| C. | మానవ రహిత వాయుశకటం | III. | టెక్స్ట్-టు-స్పీచ్ |
| D. | స్మార్ట్‌ఫోన్‌ని ఉపయోగించి గృహోపకరణాల వినియోగం | IV. | ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ |
| | | V. | సోఫియా |

సరైన జవాబును ఎంచుకోండి :

(1) A-II; B-IV; C-V; D-III

(2) A-V; B-IV; C-I; D-II

(3) A-II; B-III; C-V; D-I

(4) A-V; B-III; C-II; D-IV

**20.** కింది జతలను పరిగణించండి :

| | | | |
|---|---|---|---|
| A. | హరిత విప్లవ పితామహుడు | : | యం.ఎస్. విశ్వనాథన్ |
| B. | భారతదేశ మిస్సైల్ మ్యాన్ | : | ఎ.పి.జె. అబ్దుల్ కలాం |
| C. | అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయురాలు | : | సునీతా విలియమ్స్ |
| D. | మొదటి భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం | : | APPLE |

తప్పుగా ఉన్న జతల ఎంచుకోండి :

(1) B, C మరియు D

(2) A, B మరియు D

(3) A, C మరియు D

(4) A, B మరియు C



merupulu.com

21. మానవుని దేహ ఉష్ణోగ్రతను నియంత్రించునది :
(1) కండరములు
(2) హైపోథాలమస్
(3) చర్మము
(4) చిన్నమెదడు

22. వాహనములలోని ఎయిర్ బ్యాగులలో ఏ రసాయనము ప్రమాద సమయంలో నైట్రోజన్ విడుదల చేసి బెలూనులు విచ్చుకొనునట్లు చేయును ?
(1) పొటాషియం నైట్రేట్
(2) సోడియం అజైడ్
(3) సోడియం నైట్రైట్
(4) సిల్వర్ నైట్రేట్

23. ఆకాష్ క్షిపణి అభివృద్ధి మరియు ఉత్పత్తి చేసినది
(1) రష్యా మరియు డి.ఇ.ఆర్.ఎల్.
(2) డి.ఆర్.డి.ఓ. మరియు బి.డి.ఎల్.
(3) ఎన్.ఎఫ్.సి. మరియు బి.ఎ.ఆర్.సి.
(4) ఐ.ఎస్.ఆర్.ఓ. (ఇస్రో) మరియు డి.ఇ.ఆర్.ఎల్.

24. 2022 సం.నికి గాను నోబెల్ బహుమతి గ్రహీతలు, వారి పనిని జతచేయండి :

| | | | |
|---|---|---|---|
| A. | అలెస్ బియాలాట్స్కి | : | నానో పదార్థాలు, వాటి అనువర్తనాలు |
| B. | స్వాంటె పాబో | : | అంతరించి పోయిన హోమినిన్ల జీనోము మరియు మానవ పరిణామం |
| C. | అలెన్ యాస్పెక్ట్, జాన్ ఎఫ్ క్లాసర్, యాంటొన్ జీలింగర్ | : | ఫోటాన్ల క్వాంటం ఎంటాంగిల్‌మెంట్, సమాచార శాస్త్రము మరియు క్రిప్టోగ్రఫీ |
| D. | కరోలిన్ ఆర్ బర్టోజ్జి, మోర్టెన్ మెల్డాల్, కె. బారీ షార్ప్లెస్ | : | క్లిక్ రసాయన శాస్త్రం, బయో ఆర్థోగోనల్ రసాయన శాస్త్రం |

సరైన జత/జతలను ఎంపిక చేయుము :
(1) B, C మరియు D మాత్రమే
(2) A మాత్రమే
(3) D మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

25. సెమి కండక్టర్ క్రిస్టల్ (స్ఫటికం) పై ఇంటిగ్రేటెడ్ చిప్‌ను ఉత్పత్తి చేసే పద్ధతి :
(1) క్రిప్టోగ్రఫీ
(2) ఎంబెడింగ్
(3) ఫోటోలిథోగ్రఫీ
(4) టోమోగ్రఫీ

26. వేప చెట్లలో డైబ్యాక్ వ్యాధికి కారణము :
(1) శైవలాలు
(2) ఇనుము లోపము
(3) వైరస్
(4) శిలీంధ్రము

27. కింది స్టేట్‌మెంట్‌లను పరిగణించండి :

A. భారతదేశం పోఖ్రాన్‌లో అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందున ప్రతి సంవత్సరం మే 11 న జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని జరుపుకుంటారు.

B. అగ్ని-III అనేది భారతదేశం యొక్క తాజా దీర్ఘ శ్రేణి ఉపరితలం నుండి ఉపరితల అణు సామర్థ్యం గల బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ. దీనిని 2018 లో విజయవంతంగా పరీక్షించారు.

C. చంద్రుని స్థలాకృతి, స్వరూప నిర్మాణం, ఖనిజ శాస్త్రం మరియు వాతావరణాన్ని అధ్యయనం చేసే లక్ష్యంతో మంగళయాన్‌ను 5 నవంబర్, 2013 న ప్రయోగించారు.

D. మొట్ట మొదటి భారతీయ ఉపగ్రహం ఆర్యభట్టను ప్రయోగించినప్పుడు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్‌గా యు.ఆర్. రావు ఉన్నారు.

తప్పు స్టేట్‌మెంట్లను గుర్తించండి :
(1) A, B మరియు D
(2) A మరియు D
(3) B మరియు C
(4) A, C మరియు D

28. కింది జతలను పరిగణించండి :

| | | | |
|---|---|---|---|
| A. | ఎలక్ట్రోస్టాటిక్ ప్రెసిపిటేటర్ | : | పార్టిక్యులేట్ మ్యాటర్ |
| B. | ఉత్ప్రేరక కన్వర్టర్ | : | కార్బన్ మోనాక్సైడ్ మరియు నైట్రోజను ఆక్సైడ్ |
| C. | బెంగాల్ టెర్రర్ | : | వాటర్ హైసింత్ (ఐకోర్నియా క్రాసిప్స్) |
| D. | బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (BOD) | : | కలుషిత నీరు |

సరిగ్గా సరిపోలిన జత గుర్తించండి :
(1) A, B, C మరియు D
(2) A మరియు B మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే



merupulu.com

29. డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీస్ (DMEO) లక్ష్యాలు ఏవి ?

A. డేటా ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంబంధించిన కేంద్రీకృత డిపాజిటరీని అభివృద్ధి చేయడం
B. డేటా ఆధారిత విధాన రూపకల్పనను ప్రారంభించడం
C. పనితీరు కొలమానాల కఠినమైన ట్రాకింగ్‌ను సంస్థాగతీకరించడం
D. ప్రధాన స్రవంతి కఠినమైన ఫలితాల పర్యవేక్షణ, మూల్యాంకనానికి వ్యవస్థాపిత పూర్తి పరిసర సామర్థ్యాలను బలోపేతం చేయడం

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) B మరియు D మాత్రమే

30. భారత ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు రెండూ స్వతంత్ర అధికార పబ్లిక్ రికార్డ్ ఆఫీస్‌ల స్థాపన కోసం, కింది వాటిలో ఏది సిఫార్సు చేసింది ?

(1) సమాచార హక్కుపై పార్లమెంటరి జాయింట్ వర్కింగ్ గ్రూప్
(2) గిరీస్ రామాచంద్ర దేశ్‌పాండే vs. కేంద్ర సమాచార కమీషన్ పై సుప్రీం కోర్టు తీర్పు
(3) సుపరిపాలనపై నీతి ఆయోగ్ టాస్క్ ఫోర్స్
(4) రెండవ పరిపాలన సంస్కరణల కమీషన్

31. MGNREGA కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. MGNREGA లో వేతనాలు పొందే వారు ప్రాథమిక వాటాదారులు.
B. MGNREGA లో కింద చేపట్ట వలసిన పనులను ఫీల్డ్ ఆఫీసర్ సిఫార్సు చేస్తారు.
C. గ్రామసభ పథకం అమలుపై సామాజిక తనిఖీని నిర్వహిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) C మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) A మరియు C మాత్రమే
(4) A, B మరియు C

32. ఈ కింది ఏ చట్టం అది రూపొందించబడిన సంవత్సరానికి సంబంధించి సరిగా జతపరచబడ ***లేదు*** ?

(1) 2012 : జాతీయ ఆహార భద్రతా చట్టం
(2) 2005 : సమాచార హక్కు చట్టం
(3) 2005 : MGNREG చట్టం
(4) 2009 : RTE చట్టం

33. నీతీ ఆయోగ్ సంస్థాగత ఫ్రేమ్ వర్క్‌నకు సంబంధించి, ఈ కింది వాటిలో ఏది సరిగా జతపరచబడ ***లేదు*** ?

(1) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ : మూడేళ్ళ–కాలానికి రాష్ట్రపతిచే నియమించబడతారు
(2) చేయిర్‌పర్సన్ : భారత ప్రధాన మంత్రి
(3) పార్ట్–టైమ్ సభ్యులు : గరిష్ఠంగా ఇద్దరు
(4) ఎక్స్–అఫీషియో సభ్యులు : గరిష్ఠంగా నలుగురు

34. భారత ప్రభుత్వ విదేశీ వాణిజ్య విధానానికి సంబంధించి ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. విదేశీ వాణిజ్య విధానం అనేది భారత దేశంలో వస్తువుల దిగుమతి, ఎగుమతికి సంబంధించిన విషయాలలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (DGFT) ఏర్పాటు చేసిన మార్గదార్శకాలు, సూచనల సమూహం.
B. భారత ప్రభుత్వ విత్త మంత్రిత్వశాఖ ప్రతి ఐదు సంవత్సరాలకు ఎగుమతి, దిగుమతి విధానాన్ని ప్రకటిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ కావు
(2) A మాత్రమే
(3) B మాత్రమే
(4) A మరియు B రెండూ

35. ఆయుష్మాన్ భారత్ లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల (HWC) సేవలు ఇవి :

A. గర్భధారణ, ప్రసవ సమయంలో సంరక్షణ
B. అంటు వ్యాధుల నిర్వహణ
C. ప్రాథమిక నోటి ఆరోగ్య సంరక్షణ
D. మానసిక ఆరోగ్య వ్యాధి స్క్రీనింగ్, ప్రాథమిక నిర్వహణ.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A మరియు B మాత్రమే
(4) A మాత్రమే

36. ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్ (TIES) ప్రధానంగా దీని ద్వారా అమలు చేయబడుతుంది :

(1) రోడ్లు, భవనాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
(2) మినిస్ట్రీ ఆఫ్ షిప్పింగ్, భారత ప్రభుత్వం
(3) మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, భారత ప్రభుత్వం
(4) విత్త మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం



merupulu.com

37. ఈ క్రింది జతలలో ఏది సరైనది **కాదు** :

A. సోమనాథ ఆలయం : సోలంకీలు
B. కందారియ మహాదేవ ఆలయం : చౌహానులు
C. అయిహోల్ ఆలయం : బాదామి చాళుక్యులు
D. కోణార్క్ ఆలయం : చందేలులు

(1) A మరియు D మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) B మరియు D మాత్రమే

38. వరంగల్ కోట మరియు కోటలోని లోపల కట్టడములను పరిగణించుము :

A. వరంగల్ కోటలోని షితాబ్‌ఖాన్‌చే నిర్మించబడ్డ 'కుష్ మహల్', మాండులోని 'హిందోళ మహల్' యొక్క నమూన.
B. ప్రతాపచరిత్ర, సిద్ధేశ్వర చరిత్ర మరియు క్రీడాభిరామము వరంగల్ కోటను గురించి విలువైన సమాచారము తెలుపుచున్నాయి.
C. ప్రతాపచరిత్ర గ్రంథము ప్రకారము వరంగల్ కోటలో 88 బురుజులు (కొట్టలములు) కల్గియున్నవి.
D. శివయోగసారము అను గ్రంథము ప్రకారము వరంగల్ కోట శిలాఫలకమును గణపతిదేవుడు వేయించెను.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A మరియు D మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) B మరియు C మాత్రమే
(4) C మరియు D మాత్రమే

39. అజీవిక తత్వశాస్త్రం ప్రకారం, ఒక వ్యక్తి జీవితాన్ని నిర్ణయించే ప్రధాన భావం ఏది ?

(1) నియాతి
(2) కర్మ
(3) ధర్మ
(4) అర్థ

40. సరికాని జత/జతలను గుర్తింపుము :

| | రచయిత | | రచన |
|---|---|---|---|
| A. | భాస | : | ద్రదీర చారుదత్త |
| B. | దండిన్ | : | దశకుమారచరిత్ర |
| C. | సుబంధు | : | వాసవదత్త |
| D. | భారవి | : | రావణవధ |

(1) C మరియు D మాత్రమే
(2) A మాత్రమే
(3) B మాత్రమే
(4) A మరియు D మాత్రమే

41. అయితే సింహాసనం లేక శవపేటిక (యా తఖ్త్, యా తఖ్తా) అనే సామెత ఏ దేశానిది ?

(1) అరేబియా
(2) హిందుస్థాన్
(3) తుర్కిస్థాన్
(4) పర్షియా

42. క్రింది వాటిని జత పరుచుము :

| | చిత్రకారులు | | మొఘల్ రాజులు |
|---|---|---|---|
| A. | మీర్ సయ్యద్ ఆలీ | I. | హుమాయున్ |
| B. | దశవంత్ | II. | అక్బర్ |
| C. | ఉస్తాద్ మన్సూర్ | III. | జహంగీర్ |
| D. | మీర్ హాషిమ్ | IV. | షాజహాన్ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-I; C-IV; D-II
(2) A-I; B-II; C-III; D-IV
(3) A-II; B-IV; C-I; D-III
(4) A-I; B-III; C-II; D-IV

43. అబుల్ ఫజల్ ప్రకారము, ఉన్ని వస్త్రాలు తయారు చేయుటకు అక్బర్ వెయ్యి కార్ఖానాలను ప్రారంభిచెను. ఈ క్రింది ప్రదేశములలో ఎక్కడ వీటిని స్థాపించెను ?

(1) అమృత్‌సర్
(2) సూరత్
(3) ఢాకా
(4) లాహోర్

44. ఈ క్రింది వ్యాఖ్యానాలలో సరైన సమాధానము/లు కనుగొనుము :

A. 1875 సంవత్సరములో ఆర్య సమాజ్‌ను స్వామి దయానంద సరస్వతి ప్రారంభించెను.
B. కర్మ కాండలను, మూఢ నమ్మకాలను వివేకానందుడు ఖండించెను.
C. హిందూ మత పునర్జీవనము మరియు బలోపేతానికి దివ్య జ్ఞానులు దోహదం చేసారు.
D. సిక్కు గురుద్వారాలను ప్రక్షాలణము చేసేందుకు 1920 లలో పంజాబ్‌లో అకాలీ ఉద్యమము ప్రారంభమయింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A, B, C మరియు D
(2) A, B మరియు C
(3) A, B మరియు D
(4) B, C మరియు D

45. "ఇల్‌టుట్‌మిష్ రెండు పాలరాతి సింహాల విగ్రహాలు చెక్కించాడు. వాటి మెడలో గంటలు కట్టించాడు. ఎవరైనా ఈ గంటలు మోగించి సుల్తాన్ నుండి న్యాయం పొందవచ్చు." ఈ క్రింది రచయితలలో ఎవరు ఈ ప్రకటనను నమోదు చేశారు ?

(1) మాలిక్ కుతుబ్-ఉద్-దీన్
(2) మిన్హాజ్-ఉస్-సిరాజ్
(3) ఇబ్న్ బటూటా
(4) ఇసామి



Not Available

merupulu.com

46. దక్షిణ భారత దేశం నాట్యానికి సంబంధించిన స్వచ్ఛమైన శాస్త్రీయ పద్ధతులకు నిలయం. ఆంధ్ర మరియు తమిళనాడులలో, దేవదాశీలు ఒంటి నృత్యము మరియు నృత్య-నాటకములను ప్రదర్శిస్తు ఈ నృత్య సంప్రదాయాన్ని సజీవంగా ఉంచారు. దక్షిణ భారత దేశంలో ఈ నృత్య నాటకాలను ఏమని పిలుస్తారు ?

(1) ఆలంబనం
(2) చౌ నృత్యము
(3) కురవంజీలు
(4) ఆంగిక అభినయం

47. సిక్కులకు సంబంధించి క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :

A. గోయింద్‌వాల్ గ్రామంలో గురు అమర్ దాస్ నిర్మించిన 84 మెట్ల బావి సిక్కుల మొదటి పుణ్య క్షేత్రం అయింది.

B. 1589 లో గురు అర్జన్ దేవ అమృత్‌సర్‌లో హార్‌మందిర్ సాహిబ్ దేవాలయం (స్వర్ణ దేవాలయం) నిర్మించాడు.

C. హార్‌మందిర్ సాహిబ్ ఎదురుగా అకాల్ తక్త్ అని పిలువబడే ఒక ఎత్తైన వేదికను గురు హార్‌గోవింద్ నిర్మించాడు.

D. 1699 లో గురు గోవింద్ సింగ్ శివాలిక్ పర్వత ప్రాంతంలోని ఆనంద పూర్‌లో 'ఖాల్సా' ను ప్రవేశ పెట్టి అక్కడ స్థిరపడ్డాడు.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D
(2) A మరియు B
(3) A, B మరియు C
(4) B, C మరియు D

48. "భారతదేశం యొక్క ఈ వజ్రం, మహారాష్ట్ర యొక్క ఈ ఆభరణం ఈ కార్మికుల యువరాజు ........ అతనిని చూసి అనుకరించడానికి ప్రయత్నించండి." అని గోపాల కృష్ణ గోఖలే గురించి ఎవరు వ్యాఖ్యానించారు?

(1) జి.వి. జోషి
(2) బి.ఆర్. నంద
(3) బాల్ గంగాధర్ తిలక్
(4) మహాత్మా గాంధీ

49. కింది వారిలో భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ఎవరు ?

A. అమర్జిత్ కౌర్
B. బేగం ఐజాజ్ రసూల్
C. హంసా జీవరాజ్ మెహతా
D. కమలా ముఖర్జీ
E. రేణుకా రే

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B, C, D మరియు E మాత్రమే
(2) A, B, D మరియు E మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) B, C మరియు E మాత్రమే

50. 'ఆపరేషన్ బ్లూ స్టార్' కి సంబంధించి కింది వాటిని పరిగణించండి :

A. ఇది భారత సైన్యం చేపట్టిన ఒక అతిపెద్ద అంతర్గత భద్రతా మిషన్.

B. హర్మందిర్ సాహెబ్ కాంప్లెక్స్‌లో ఆయుధాలను పోగుచేసుకుంటున్న సిక్కు తీవ్రవాదులను తొలగించడం దీని లక్ష్యం.

C. ఆపరేషన్ బ్లూస్టార్ జూలై 1 నుండి జూలై 8, 1985 మధ్య అమృత్‌సర్‌లో జరిగింది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B మాత్రమే
(3) A, B మరియు C
(4) B మరియు C మాత్రమే

51. కింది వాటిలో ఏది భారత సుప్రీంకోర్టు అప్పీలు అధికార పరిధి **కాదు** ?

(1) ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని క్రిమినల్ కేసులు
(2) రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య జరిగే వివాదాలకు సంబంధించిన కేసులు
(3) రాజ్యాంగ వివరణకు సంబంధించిన కేసులు
(4) ఏ రాజ్యాంగ పరమైన ప్రశ్నలతో సంబంధం లేని సివిల్ కేసులు



merupulu.com

52. ఈ కింది వాటిని పరిగణించండి :

A. సామాన్యులకు నష్టం కలిగించే విధంగా సంపద కేంద్రీకరణను నిరోధించడం
B. బాల్యం, యువతకు దోపిడి నుండి రక్షణ
C. పౌరులందరికి తగిన జీవనోపాధి మార్గాలు
D. సమాజపు భౌతిక వనరులను సాధారణ శ్రేయస్సు కొరకు సక్రమంగా పంపిణీ చేయడం

పై అంశాలు వీటిలో భాగం :
(1) రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు
(2) రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు
(3) రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు
(4) రాజ్యాంగంలోని రాష్ట్రాల జాబితా

53. శాసన మండలికి సంబంధించి కిందివాటిని పరిగణించండి :

A. కౌన్సిల్ శాశ్వత సభ, మూడింట ఒకవంతు సభ్యులు రెండేళ్ళలో పదవి విరమణ చేస్తారు.
B. శాసన మండలి మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట ఒకవంతును స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.
C. రాష్ట్రంలో నివసిస్తున్న మూడు సంవత్సరాల స్థాయి పట్టభద్రులతో కూడిన ఓటర్ల ద్వారా పన్నెండవ వంతు సభ్యులు ఎన్నుకోబడతారు.

పైన ఇవ్వబడిన ప్రకటనలలో ఏవి సరైనవి ?
(1) B మరియు C మాత్రమే
(2) A, B మరియు C
(3) A మరియు B మాత్రమే
(4) A మరియు C మాత్రమే

54. ఈ కింది వారిలో ఎవరు తమ పదవిలో అధికారాలు, విధుల నిర్వహణ, పనితీరుపై ఏ న్యాయస్థానానికి జవాబుదారిగా ఉండరు ?

A. రాష్ట్రపతి
B. ప్రధాన మంత్రి
C. న్యాయ శాఖా మంత్రి
D. ఒక రాష్ట్ర గవర్నర్

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A, B మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A మరియు D మాత్రమే

55. వ్యక్తి నిర్బంధ చట్టబద్ధతకు సవాలు ఎదురైనప్పుడు :
(1) రిట్ ఆఫ్ కోవారంటో దాఖలు చేయబడుతుంది
(2) రిట్ ఆఫ్ సెర్షియోరరీ దాఖలు చేయబడుతుంది
(3) రిట్ ఆఫ్ హెబియస్ కార్పస్ దాఖలు చేయబడుతుంది
(4) రిట్ ఆఫ్ మాండమస్ దాఖలు చేయబడుతుంది

56. ఈ క్రింది వాఖ్యాలను పరిగణించండి :

A. సామాజిక, ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యంతో కూడిన సమసమాజ స్థాపనకు రాజ్యాంగం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాల కల్పనను అత్యున్నత విలువలుగా ఆదేశిస్తుంది.
B. సమసమాజ సామాజిక క్రమాన్ని స్థాపించడానికి, రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, రాజ్యవిధాన ఆదేశిక సూత్రాలు అనే మూడు అంశాలు సామాజిక-ఆర్థిక న్యాయ సాధన మార్గాన్ని సుగమం చేస్తాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?
(1) A మరియు B రెండూ కావు
(2) A మాత్రమే
(3) B మాత్రమే
(4) A మరియు B రెండూ

57. రాజ్యాంగంలోని కింది ప్రకరణలను వాటి సంబంధిత నిబంధనలతో జతపరచండి :

| | ప్రకరణ | | నిబంధన |
|---|---|---|---|
| A. | ప్రకరణ-19 | I. | ప్రజాశాంతి, భద్రతలకు లోబడి మత కార్యకలాపాలు జరపడం |
| B. | ప్రకరణ-21 | II. | మానవ అక్రమరవాణ, బలవంతపు వెట్టిచాకిరి నిషేధము |
| C. | ప్రకరణ-23 | III. | వాక్ స్వాతంత్ర్యం మొదలైన వాటికి సంబంధించిన కొన్ని హక్కులు |
| D. | ప్రకరణ-26 | IV. | కొన్ని సందర్భాలలో అరెస్టు మరియు నిర్బంధం నుండి రక్షణ |
| | | V. | వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కుల రక్షణ |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) A-V; B-II; C-I; D-III
(2) A-III; B-V; C-II; D-I
(3) A-IV; B-III; C-I; D-II
(4) A-V; B-IV; C-II; D-III



merupulu.com

**58.** TSR సుబ్రమణియన్ కమిటి (2014) కింది వాటిలో దేనికి సంబంధించినది ?

(1) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

(2) అంతర్గత, బాహ్య ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం ప్రయత్నాలు

(3) పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ప్రక్రియలు, చట్టాలను సమీక్షించడం

(4) ముస్లిం వివాహ చట్ట రద్దు

**59.** ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. రాజ్యాంగ బాధ్యతలను న్యాయంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించడానికి, గవర్నర్ పై రాజ్యాంగం కల్పించని పదవులు, అధికారాలతో భారం వేయకూడదు.

B. గవర్నర్‌ను విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా చేయడం, తద్వారా అతనికి / ఆమెకు అధికారాలను అప్పగించడం చారిత్రాత్మకంగా కొంత ఔచిత్యాన్ని కలిగి ఉన్నప్పటికీ నేడు కాల, పరిస్థితుల మార్పుతో అది ఉనికిని కోల్పోయింది.

పైన పేర్కొన్నవి క్రింది సిఫార్సులలో భాగం :

(1) నెషనల్ నాలెడ్జ్ కమీషన్

(2) జస్టిస్ ఎమ్.ఎమ్. పూంఛీ కమీషన్

(3) కొఠారి కమీషన్

(4) నూతన విద్యావిధానం – 2020

merupulu.com

**60.** ఈ కింది వ్యాఖ్యలను పరిగణించండి :

A. భారత రాజ్యాంగంలోని ప్రకరణ 356 ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించడానికి సంబంధించినది.

B. ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సమయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య పన్నుల విభజనకు సంబంధించిన నిబంధనలను రాష్ట్రపతి నిలిపివేయ వచ్చును.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనది/వి ?

(1) A మరియు B రెండూ కావు

(2) A మాత్రమే

(3) B మాత్రమే

(4) A మరియు B రెండూ

**61.** రామ్, శ్యామ్ ల వయస్సుల లబ్ధం 240. రామ్ వయస్సు కంటే, రెండు రెట్ల శ్యామ్ వయస్సు 4 సంవత్సరాలు ఎక్కువ అయితే, శ్యామ్ వయస్సు ఎంత ? (సంవత్సరాల్లో)

(1) 44 (2) 12

(3) 20 (4) 24

**62.** క్రింద ఇచ్చిన పటాన్ని ఒక బాక్స్ గా మలిచారు. పటాన్ని మలిచినప్పుడు తయారయ్యే సరైన బాక్స్‌ని గుర్తించండి.




(1) 


(2) 


(3) 


(4) 


**63.** రెండు ప్రకటనలు, I, II, III మరియు IV నే నాలుగు ముగింపులు క్రింద ఇవ్వబడ్డాయి. ప్రకటనలను జాగ్రత్తగా చదివి సాధారణంగా తెలిసిన వాస్తవాలను విస్మరించి, తార్కికంగా ఏ ముగింపులు అనుసరిస్తాయో నిర్ణయించండి.

ప్రకటనలు :

ఏ పులి కుడా ఏనుగు కాదు.

ఏనుగులు అన్ని సింహాలు.

ముగింపులు :

I. కొన్ని సింహాలు పులులు.

II. అన్ని సింహాలు పులులు.

III. కొన్ని సింహాలు ఏనుగులు.

IV. కొన్ని సింహాలు ఏనుగులు కావు.

(1) ముగింపులు II, III మరియు IV మాత్రమే అనుసరిస్తాయి

(2) ముగింపులు I మరియు II మాత్రమే అనుసరిస్తాయి

(3) ముగింపులు I, II మరియు III మాత్రమే అనుసరిస్తాయి

(4) ముగింపులు III మరియు IV మాత్రమే అనుసరిస్తాయి



merupulu.com

**64.** రాము తన కొడుకు అయిన రాఘవతో ఈ విధంగా చెప్పెను, "నువ్వు పుట్టినప్పుడు నా వయస్సు, నీ ప్రస్తుత వయస్సులో సగము." రాము యొక్క ప్రస్తుత వయస్సు 60 సంవత్సరాలు అయితే రాఘవ పుట్టినప్పుడు రాము వయస్సు ఎంత ? (సంవత్సరాల్లో)

(1) 19 (2) 20
(3) 22 (4) 25

**65.** ఒక వేళ 25 # 5 = 5, 10 @ 2 = 20, 5 & 3 = 8 మరియు 10 $ 6 = 4, అయితే క్రింది దాని విలువ ఎంత ?

20 $ 6 @ 1 & (20 # 10)

(1) 22 (2) 20
(3) 18 (4) 16

**66.** క్రింది శ్రేణిలో అన్ని రెండు అంకెల సంఖ్యల మొత్తం ఎంత ?

1, 8, 15, 22, ....

(1) 742 (2) 750
(3) 759 (4) 741

**67.** A, B, C, D, E మరియు F అనే ప్రదేశాలు వివిధ సమూహాలు లేదా వివిధ గుర్తింపులు కలిగి ఉన్నాయి. A హిల్ స్టేషన్ కాదు. B మరియు E లు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. D మరియు F లు పారిశ్రామిక నగరాలు కావు. A మరియు D లు చారిత్రాత్మక ప్రదేశాలు కావు. A మరియు B లు ఒకే విధంగా ఉంటాయి. చారిత్రాత్మక ప్రదేశం కాని, హిల్ స్టేషన్ మరియు పారిశ్రామిక నగరం అయిన ప్రదేశం ఏది ?

(1) C (2) B
(3) E (4) F

**68.** క్రింది శ్రేణిలో తప్పిపోయిన పదాన్ని కనుక్కోండి :

ANBO, ______ , DQER, FSGT

(1) CPBO (2) CPDQ
(3) CRGT (4) CPRS

**69.** ఒక వ్యక్తి, ఒక పాటోలో ఉన్న బాలున్ని చూపిస్తూ ఈ విధంగా చెప్పెను, "ఈ పాటోలో ఉన్న బాలుడు, నా సోదరుని తండ్రి యొక్క కూతురి యొక్క కొడుకు." ఆ వ్యక్తి, ఫొటోలో ఉన్న బాలుడికి ఏమవుతాడు ?

(1) తాత (2) తండ్రి
(3) సోదరుడు (4) మేన మామ

**70.** ఒక గడియారం ప్రతిగంటకి 5 నిమిషాలు కోల్పోతుంది. ఆ గడియారంలో బుధవారం ఉదయం 8 గంటలకు సరైన సమయాన్ని చూపెట్టేలా సరిచేస్తే, మళ్ళీ ఆ గడియారం సరైన సమయాన్ని ఎప్పుడు చూపుతుంది ?

(1) సాయంత్రం 8 గంటలు, బుధవారం
(2) ఉదయం 8 గంటలు, మంగళవారం
(3) సాయంత్రం 8 గంటలు, మంగళవారం
(4) ఉదయం 8 గంటలు, బుధవారం

**71.** ఒక పెద్ద ఘనానికి ఆరు వైపులా రంగు వేసి, దాన్ని ఒక నిర్దిష్ట సంఖ్యలో సమానమైన చిన్న ఘనాలుగా కత్తిరించారు. ఆ చిన్న ఘనాల్లో, 8 ఘనాలకు ఏ ముఖానికి కూడా రంగు వేయలేదు. రెండు ముఖాలకు మాత్రమే రంగు వేయబడ్డ చిన్న ఘనాలెన్ని ?

(1) 24 (2) 6
(3) 12 (4) 18

**72.** ఒక వేళ, AB39 + C6B8B = 4292C అయితే A + 2B + 3C విలువ ఎంత ? (A, B మరియు C అనే ముడు అక్షరాలు 1 నుండి 9 వరకు గల అంకెల్లో మూడు వివిధ అంకెలను సూచిస్తాయి. ఏ అంకె కూడా ఒక అక్షరం కంటే ఎక్కువ అక్షరాలను సూచించదు)

(1) 22 (2) 23
(3) 24 (4) 21

**73.** ఒక నిర్దిష్ట కోడ్ భాషలో SORT ని 2169 గా, TEST ని 5122 గా, DOG ని 368 గా, GOAT ని 6243 గా కోడ్ చేస్తే. అదే భాషలో ROAST ని ఏవిధంగా కోడ్ చేస్తారు ?

(1) 49623 (2) 91463
(3) 64829 (4) 21946

**74.** క్రింది ఇచ్చిన బార్ చార్ట్‌లో ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు (వేల రూపాయల్లో) ఐదు నెలలు అయిన రెండు సంవత్సరాల కాలానికి ఇవ్వబడ్డాయి. 2021, 2022 సంవత్సరాల సగటు నెలసరి ఖర్చుల మధ్య నిష్పత్తి ఎంత ?

**ఒక కుటుంబం యొక్క నెలసరి ఖర్చులు**




(1) 34 : 37 (2) 33 : 37
(3) 34 : 39 (4) 32 : 37

merupulu



merupulu.com

**75.** క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఏది ?

9, 4·5, 13·5, 74·25, 594, ?

(1) 6831
(2) 6237
(3) 5940
(4) 6534

**76.** క్రింది శ్రేణిలో తప్పిపోయిన సంఖ్యని కనుక్కోండి ?

7, 8, 20, ?, 292, 1485

(1) 69
(2) 50
(3) 55
(4) 45

**77.** క్రింది శ్రేణిలో ఇమడని సంఖ్యని కనుక్కోండి :

5, 12, 51, 311, 2497, 24961

(1) 24961
(2) 51
(3) 311
(4) 2497

**78.** ఒక వేళ P = +, Q = ×, R = ÷, S = – మరియు T = '% యొక్క' అయితే

225 Q 3 R 15 S 20 P 67 S 20 T 160

విలువ ఎంత ?

(1) 60
(2) 45
(3) 50
(4) 55

**79.** ఒక నిర్దిష్ట కోడ్ భాషలో GENETICS అనే పదాన్ని HCQAYCJK గా కోడ్ చేస్తే, అదే భాషలో ANALYTICS యొక్క కోడ్ ఏంటి ?

(1) BLDDHNPVB
(2) BLDDHNPUB
(3) BLDHDNPVB
(4) BLDHENPUB

**80.** ఒక వేళ, జూన్ 15, 2023 గురువారం అయితే అక్టోబర్ 24, 2028 న ఏ వారం అవుతుంది ?

(1) మంగళవారం
(2) బుధవారం
(3) గురువారం
(4) శుక్రవారం

**81.** మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధిని నిషేధించడం మరియు వారి పునరుద్ధరణ చట్టం, 2013 లోని క్లాజ్ 9 ఈ విధంగా పేర్కొంది

(1) క్లాజ్ 8 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(2) క్లాజ్ 5 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయిల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(3) క్లాజ్ 6 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

(4) క్లాజ్ 7 లోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు లక్షల రూపాయల వరకు జరిమాన లేదా రెండూ విధించవచ్చు

**82.** జెండర్ (లింగ) సమానత్వం దేనికి దోహదం చేస్తుంది :

A. శాంతియుత మరియు స్థితిస్థాపకత సమాజాలను సాధించడం
B. సుస్థిర అభివృద్ధి
C. ఆర్థిక వృద్ధి
D. మహిళా అధిపత్యం

పై వాటిలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D
(2) A, B మరియు C మాత్రమే
(3) A, C మరియు D మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

**83.** ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ ఫర్ డిసేబ్ల్డ్ చిల్డ్రన్ (IEDC) పథకాన్ని ఏ సంవత్సరం ప్రారంభించారు

(1) 1994
(2) 1970
(3) 1974
(4) 1984

merupulu.com



merupulu.com

**84.** మహిళల పని గురించి కింద ఇచ్చిన ప్రకటనలను పరిగణించండి :

A. OECD నివేదిక ప్రకారం, సంరక్షణ పనిలో పురుషుల కంటే మహిళలు రెండు నుండి పది రెట్లు ఎక్కువ సమయాన్ని గడుపుతారు.

B. NSS 2019 నివేదిక ప్రకారం మహిళలు వేతనం లేని గృహ సేవలో 299 నిమిషాలు గడుపుతుండగా, పురుషులు 97 నిమిషాలు గడుపుతున్నారు.

C. గ్లోబల్ జెండర్ గ్యాప్ (2021) ప్రకారం భారత్‌లో కేవలం 22·3% మంది మహిళలు మాత్రమే లేబర్ మార్కెట్‌లో పాల్గొంటున్నారు.

D. ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్ (PMGDISHA) గ్రామీణ ప్రాంతలలోని మహిళలు ఇంటి వద్ద సంరక్షణ పనిలో ఎక్కువ సమయం గడపడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D

(2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు D మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

**85.** బాల కార్మిక (నిషేధం మరియు నిర్మూలన) చట్టం ను, 1986 లో సిఫారసు చేసింది ఎవరు ?

(1) గురుపాదస్వామి కమిటి

(2) దవే కమిటి

(3) కొఠారి కమిషన్

(4) నర్సింహన్ కమిటి

**86.** ట్రాన్స్ జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్ 2019 ప్రకారం ఈ క్రిందివారిలో ఎవరు ట్రాన్స్‌జెండర్ పర్సన్ గుర్తింపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేయవచ్చు :

(1) ఎన్నికైన గ్రామ సర్పంచ్ లేదా మున్సిపాలిటీ పరిధిలో చైర్‌పర్సన్

(2) ఏరియా ఆసుపత్రి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్

(3) ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్

(4) జిల్లా మేజిస్ట్రేట్

**87.** గిరిజన ఉపప్రణాళికపై కింది ప్రకటనలను పరిగణించండి :

A. గిరిజన ఉపప్రణాళిక 1974 – 75 లో అమలులోనికి వచ్చింది.

B. ప్రణాళిక మరియు ప్రణాళికేతరాలు విలీనమైన తర్వాత గిరిజన ఉపప్రణాళికను గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ షెడ్యూల్డ్ తెగల కాంపోనెంట్ (STC) భాగంగా మార్చారు.

C. రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం రాష్ట్ర ప్రణాళికకు సంబంధించి రాష్ట్రంలోని షెడ్యూల్డ్ తెగల జనాభా (సెన్సస్ 2011) నిష్పత్తిలో గిరిజన ఉపప్రణాళిక నిధులను కేటాయించాలి.

D. 2018 – 19 ఆర్థిక సంవత్సరంలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖకు షెడ్యూల్డ్ తెగ కాంపోనెంట్ ప్లాన్ పర్యవేక్షణ ఇవ్వబడింది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి ?

(1) A, B, C మరియు D

(2) A, B మరియు C మాత్రమే

(3) A, B మరియు D మాత్రమే

(4) A, C మరియు D మాత్రమే

**88.** జత పర్చుము :

| సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDG లు) | | లక్ష్యాలు |
|---|---|---|
| A. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 2·2 | I. | ప్రపంచ ప్రసూతి మరణాల నిష్పత్తిని ప్రతి 1,00,000 సజీవ జననాలకు 70 కంటే తక్కువకు తగ్గించడం |
| B. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·1 | II. | లైంగిక మరియు పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలకు సార్వత్రిక ప్రాప్యతను నిర్ధారించడం |
| C. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·3 | III. | అన్ని రకాల పోషకాహార లోపాలకు స్వస్తి |
| D. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 3·7 | IV. | ఎయిడ్స్, క్షయ, మలేరియా మరియు నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణమండల అంటువ్యాధులను అంతం చేయడం. |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-IV; C-I; D-II

(2) A-II; B-I; C-IV; D-III

(3) A-III; B-I; C-IV; D-II

